క్లుప్తంగా

చెడుపై విజయం సాధించిన రోజే దీపావళి

● నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాణ



సుభాష్‌నగర్: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళిని జరుపుకుంటామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాణ గుప్తా అన్నారు. జిల్లా ప్రజలకు ఎమ్మెల్యే దీపావళి శుభాకాంక్షలను బుధవారం తెలిపారు. పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. పండుగ రోజున ప్రతి ఇల్లు లక్ష్మీకాంతులతో విరజిల్లాలని, ఆ వెలుగులు ప్రతిఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పటాకులు కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



నిజామాబాద్ సిటీ: నగరంలోని 9, 27, 41 డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా బుధవారం భూమిపూజ చేశారు. డివిజన్‌కు రూ.10లక్షల నిధులు జనరల్ ఫండ్ నుంచి కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేయర్‌దండు నీతుకిరణ్, కార్పొరేటర్లు నారాయణ, సాయివర్ధన్, బుర్గుల ఇందిర, వినోద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

నిజామాబాద్‌అర్బన్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం ధర్నాచౌక్‌లో దీక్ష చేపట్టారు. స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ అన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, ఎస్ఎఫ్ఐ నాయకులు దినేశ్, వీణ, రాజు, వినీత్, అర్షిత, ప్రణయ్, సుజిత్, గోవింద్, ఆదిత్య అరుణ్, నాయకులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో నవంబర్ 7, 21, 28వ తేదీల్లో నిర్వహించే చెకుముకి సైన్స్ టెస్ట్‌ను విజయవంతం చేయడంలో సహకరించాలని ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల అధినేత మారయ్యగౌడ్‌ను జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలిమెల రాజేశ్వర్ బుధవారం కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులి జైపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీహరి ఆచార్య, జిల్లా కోశాధికారి పండరి ఉన్నారు.

బాపురెడ్డికి సంతాపం

నిజామాబాద్‌నాగారం: ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్ బాపురెడ్డి సంతాప సభను బుధవారం ఐఎంఏ హాల్‌లో నిర్వహించారు. బాపురెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐఎంఏ అధ్యక్షుడు దామోదర్‌రావు మాట్లాడుతూ.. బాపురెడ్డి గత 40 ఏళ్ల వైద్యవృత్తిలో సేవలందించారని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీశైలం, వైద్యులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

ఖలీల్‌వాడి: నగరంలోని అహ్మదీ మార్కెట్‌లో తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై యాసిన్ అరాఫత్ పేర్కొన్నారు. వివరాలిలా ఉన్నాయి. అహ్మదీ మార్కెట్‌లో బుధవారం సాయంత్రం ఓ బాలుడు రెండు గంటల పాటు ఓ దుకాణం ఎదుట కూర్చుని ఉండగా స్థానికులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాట్సాప్‌లో బాలుడి గురించి అందరికి తెలియడంతో తమ కుమారుడే అదృశ్యమైనట్లు గుర్తించిన తల్లిదండ్రులు పీఎస్‌కు తరలివెళ్లారు. ఎస్సై బాలుడు ఆదిబ్‌ను తల్లిదండ్రులకు అప్పగించారు.

ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్ దిలీప్‌కుమార్ మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని సుభాష్‌నగర్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు సంబంధించిన పలు అంశాలు అడిగి తెలుసుకున్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన పలువురు నేతలు

నిజామాబాద్ సిటీ: నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎస్ దిలీప్‌కుమార్‌ను పలువురు నేతలు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బల్దియా కార్యాలయంలో కమిషనర్ చాంబర్‌లో కమిషనర్‌ను పలు రాజకీయ పార్టీల నేతలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్‌ను కలిసినవారిలో ఆమ్ ఆద్మీపార్టీ నేత సమీర్, బీఆర్ఎస్ నాయకులు మురళి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ దిలీప్ కుమార్



ఇందల్వాయిలో సర్వే పద్ధతిని వివరిస్తున్న ఆర్డీవో



సిరికొండలో శిక్షణలో పాల్గొన్న అధికారులు

సామాజిక సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

● ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమాల్లో పలువురు అధికారులు
● తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచన



మోపాల్‌లో శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనర్ రాము

నిజామాబాద్ సిటీ/ మోపాల్/ ఇందల్వాయి/ సిరికొండ/ ధర్పల్లి: రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుంచి చేపట్టే సామాజిక, ఆర్థిక ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని పలువురు అధికారులు ఎన్యుమరేటర్లకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో అధికారులు పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఎన్యుమరేటర్ల శిక్షణ ముగింపు కార్యక్రమానికి నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎస్ దిలీప్ కుమార్ హాజరై మాట్లాడారు. బల్దియా పరిధిలో నవంబర్ 6 నుంచి 16 వరకు ఎకనామిక్ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేను ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వే చేయాలన్నారు. మొత్తం 75 అంశాలతో కూడిన రిపోర్టును తయారు చేయాల్సి ఉంటుందని అన్నారు. వారికి మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శంకర్ శిక్షణ ఇచ్చారు. సర్వేలో తలెత్తే సమస్యలను, వాటిని ఎలా పరిష్కరించాలో కమిషనర్ వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, అడిషనల్ కమిషనర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో రాములు నాయక్ ఆధ్వర్యంలో ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్డీవో రాజేంద్రప్రసాద్ హాజరై మాట్లాడారు. సర్వేలో సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచాలన్నారు. మాస్టర్ ట్రైనర్ రాము, గోవింద్ ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామేశ్వర్, ఎంపీవో కిరణ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ సరిత, మండల వ్యవసాయాధికారి సౌమ్య, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఐకేపీ, పంచాయతీ కారోబార్లు తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయి మండలం నల్లవెల్లి రైతు వేదికలో ఆర్డీవో రాజేందర్ ఆధ్వర్యంలో ఎన్యుమరేటర్లకు సమగ్ర సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్వేకి ప్రజల సహకారం అందించాలని కోరారు. తహసీల్దార్ వెంకట్‌రావు, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీవో రాజ్‌కాంత్, ఆర్ఐ మోహన్, ఏఈ దీప్‌సింగ్, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, ఉపాధి సమగ్ర ఇంటింటి సర్వేపై బుధవారం శిక్షణ నిర్వహించారు. సమగ్ర ఇంటింటి సర్వేలో పౌరుల వివరాలను తప్పులు లేకుండా సరిగ్గా నమోదు చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి నాగోరావు సూచించారు. ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జి డీపీవో, ధర్పల్లి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, తహసీల్దార్ మాలతి, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను అరికట్టండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్

నిజామాబాద్‌అర్బన్: ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలను అరికట్టాలని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. జిల్లా కేంద్రంలో వైద్యశాఖకు సంబంధించిన మాదకద్రవ్యాల నిరోధంపై ముద్రించిన పోస్టర్లను డీఎంహెచ్‌వో రాజశ్రీతో కలిసి ఆవిష్కరించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాలు, కల్తీ కల్లు, అన్ని రకాల నార్కోటిక్స్‌పై జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో, పాఠశాల, కళాశాల్లో అవగాహన కల్పిస్తూ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని సంబంధిత అధికారులుచ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వినీత్ రెడ్డి, రవితేజ, ఘన్పూర్ వెంకటేశ్వర్లు, స్వామి సులోచన, వెంకటేశ్, నాగరాజు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని బుధవారం నగరంలోని ఐఎంఏ హాల్‌లో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి జీవన్‌రావు, సుభాష్, నీలిరాంచందర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా అజ్జ శ్రీనివాస్, ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా విశాల్, ప్రధాన కార్యదర్శిగా విక్రంరెడ్డి, ఉపాధ్యక్షులుగా హరీశ్‌స్వామి, శ్రీధర్‌రావు, అర్చన, సహాయ కార్యదర్శులుగా రాజేంద్రప్రసాద్, వొక్కెర్ల కిరణ్ కుమార్, గ్రీష్మా, విక్రం రెడ్డి, కోశాధికారిగా రాజేందర్ సూరినీడు, కార్యవర్గ సభ్యులుగా రాజేష్, భూమారెడ్డి, సి శ్యాంసుందర్, రషీద్ అలీ, ఫరీద బేగం, కప్పల రాజేశ్, నాగార్జున, మురళి కృష్ణ, గోవింద్, సిర్పకృష్ణ, వేణుగోపాల్, దీపక్ రాథోడ్, రవితేజ ఎన్నికయ్యారు.

పదవీ విరమణ తప్పనిసరి



ఖలీల్‌వాడి: పదవీ విరమణ ఉద్యోగులకు తప్పనిసరి అని డీసీపీ కోటేశ్వర్ రావు అన్నారు. నిజామాబాద్ పోలీస్ శాఖలో ఏఆర్ ఎస్సై జి లింగన్నతోపాటు స్వచ్ఛంద ఉద్యోగ పొందిన ఏఆర్ ఎస్సై బండి స్టీవెన్ అడ్విన్‌లను బుధవారం ఘనంగా సన్మానించి సర్టిఫికెట్లను అందజేశారు. పోలీస్‌శాఖలో ఎంతటి పని ఒత్తిడి ఉన్నా ఎలాంటి రిమార్కు లేకుండా పదవీ విరమణ పొందడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో డీసీపీ బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమిషనర్ శంకర్ నాయక్, ఆర్మ్‌డ్ రిజర్వు ఏసీపీ నాగయ్య, ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, బషీర్, స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీశైలం, రిజర్వు సీఐ తదితరులు ఉన్నారు.

పలువురికి సన్మానం



ఖలీల్‌వాడి: జిల్లా కోర్టులో బదిలీపై వెళ్తున్న నిజామాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తంగౌడ్‌ను కోర్టు, డీఎల్ఎస్ఏ సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు బుధవారం సన్మానించారు. జిల్లా జడ్జి సునీతా కుంచాల, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ రూరల్: ఇటీవల రాధాకృష్ణన్ అవార్డు పొందిన ప్రేమ్‌లాల్‌కు స్వరాజ్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు బుధవారం సుగుణ గార్డెన్‌లో శాలువ, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాది నరేశ్, రాజ్‌కుమార్, లక్ష్మణ్, రాములు, సభ్యులు తదితరులున్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని వివేక్‌నగర్ తండాలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు సురేశ్‌ను గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జితేందర్ నాయక్, శంకర్ మోతీలాల్, తిరుపతి, నాగేశ్, హెచ్ఎం గంగాధర్, ఉపాధ్యాయులు సుదర్శన చారి, సంజయ్, కమల, మోహన్ గణేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా గోవింద్ నాయక్



మోపాల్: మండలంలోని గుడి తండా, శ్రీరాంనగర్ తండా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బదావత్ గోవింద్ నాయక్ నియమితులయ్యారు. ఈమేరకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి సూచనల మేరకు బుధవారం గోవింద్ నాయక్‌కు మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సిరికొండ: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య తెలిపారు. ఈ నెల 18న ఆర్మూర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు కె రోహిత్, ఎం చందు ఎంపికై నట్లు ఆయన పేర్కొన్నారు. మెదక్ జిల్లా మాసాయిపేటలో నవంబర్ 2 నుంచి నిర్వహించే పోటీల్లో వీరు పాల్గొంటారని అన్నారు. పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్రిన్సిపాల్ జ్ఞాపికలు అందచేసి అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, పీఈటీలు అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలు విడుదల



డిచ్‌పల్లి: మండలంలోని ముల్లంగి(ఐ)లోని మల్ల చెరువులో బుధవారం మాజీ ఎంపీపీ నర్సయ్య చేపపిల్లలను వదిలారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి, గ్రామ పెద్దలు సురేశ్, సర్వారెడ్డి, గూండ్ల గంగాధర్, రవి, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసిన బాజిరెడ్డి గోవర్ధన్



ఇందల్వాయి: గన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, మాజీ ఎంపీపీ రమేశ్ నాయక్, నాయకులు కుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను వీపీ ఉన్నితన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. హెచ్ఎం, ఎంఈవో శ్రీనివాస్ చేతుల మీదుగా క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో గంగా మోహన్, గంగా జమున, ఎల్ మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్, బొజ్జ మల్లేశ్‌గౌడ్, గాండ్ల సురేశ్, గంగా నర్సయ్య, జానకిరామ్, శ్రీనివాస్ గౌడ్, భూమేశ్, కుమార్, కనక రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో డ్యూరోస్లీప్ మ్యాట్రెస్



నిజామాబాద్ రూరల్: కస్టమర్ల విశ్వాసం నాణ్యత ప్రామాణికంగా తమ ఉత్పత్తుల తయారీలతో కస్టమర్లకు సరఫరా చేస్తూ నమ్మకంగా తెలంగాణ రబ్బరైజ్డ్ కాయిర్ ఇండస్ట్రీస్ యాజమాన్యం ఉంటుంది. కస్టమర్లకు అనువైన సౌకర్యవంతమైన మ్యాట్రెస్ తక్కువ ధరలలో కస్టమర్లకు అందిస్తున్నట్లు యజమాన్యం తెలిపింది. అధునాతనమైన యంత్రాలను ఉపయోగించి వివిధ సైజులలో మ్యాట్రెస్ తయారుచేసి అన్ని షాపులలో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ప్రీమియం ఉత్పత్తులను అందరికీ అందుబాటు ధరలలో తయారుచేసి మార్కెట్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

సిరికొండ: పటాకుల దుకాణదారులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ మల్లికార్జున్ సూచించారు. మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో తొలిసారిగా ఒకే చోట ఏర్పాటు చేసిన పటాకుల దుకాణాలను బుధవారం పరిశీలించారు. దుకాణాల వద్ద వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దుకాణదారులు అనుమతులు తీసుకొని ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిబ్బంది జైపాల్, వీడీసీ ప్రతినిధులు వినోద్, దుకాణదారులు ఉన్నారు.

డీఈవోకు వినతి

నిజామాబాద్‌అర్బన్: బాలోత్సవం పేరిట ప్రెసిడెన్సీ పాఠశాలలో నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీల్లో ఉత్సవం, ధ్వని, కాలుష్యం మూఢనమ్మకాలు అనే విషయాలను తొలగించాలని ఏబీవీపీ నాయకులు డీఈవోకు బుధవారం వినతిపత్రం అందజేశారు. అందులో భారతదేశ సంస్కృతిని దెబ్బతీసేలా ఉందని వెంటనే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్, దర్శనం ప్రవీణ్, గోపి, గణేశ్, మహేశ్, దుర్గాదాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడోలో జిల్లా జట్టుకు మూడోస్థానం



నిజామాబాద్‌నాగారం: వరంగల్‌లో ఈనెల 29న నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో జిల్లా జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా క్రీడాకారులను పలువురు అభినందించారు. అంతే కాకుండా రాష్ట్ర టోర్నమెంట్‌కు 2వ సారి అబ్జర్వర్‌గా అనిత వ్యవహరించారు. ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,400	వెండి(కిలో)	1,03,500
22 క్యారెట్స్	76,035		


– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
చిక్కుడుకాయ	80	120	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లక్కీ భాస్కర్ (తెలుగు)-10.40, 1.35, 4.35, 7.30, 10.30
స్క్రీన్-2	బఘీర- (తెలుగు) - 10.25, 7.40, క - (తెలుగు) - 1.25, 10.40 అమరన్ - (తెలుగు) - 4.20
స్క్రీన్-3	అమరన్ - (తెలుగు) - 10.05, 1.20, 7.20, 10.30 క - (తెలుగు) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ - (తెలుగు) - 10.00, 7.20, 10.50, క - (తెలుగు) - 1.30, వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ ఇంగ్లిష్) - 4.45
స్క్రీన్-2	లక్కీ భాస్కర్ - (తెలుగు) - 9.45, 1.00, 4.15, 7.30, 10.45
స్క్రీన్-3	బఘీర - (తెలుగు)- 12.10, 3.35, 7.00, 10.25
స్క్రీన్-4	క - (తెలుగు) - 11.45, 6.30, 9.45 అమరన్ - (తెలుగు) - 3.00
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)

సంక్షిప్తం

2న సైక్లింగ్ ఎంపికలు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 2న అండర్–14 బాల బాలికల విభాగంలో జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి విజయ్‌కాంత్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు బైపాస్ రోడ్డులో పోటీలు ఉంటాయని అన్నారు. క్రీడాకారులు సొంత సైకిల్‌తోపాటు జనన ధ్రువీకరణ పత్రం తీసుకు రావాలని సూచించారు. ఇందులో ఎంపికైన వారిని నవంబర్ 4 నుంచి 6 వరకు జనగామలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు.

పేకాటస్థావరంపై దాడి

మోపాల్: మండలంలోని న్యాల్‌కల్‌లో పేకాట స్థావరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు. పేకాట ఆడుతున్నట్లు నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1410 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో యాదగిరి గౌడ్ పేర్కొన్నారు.

వినాయక్‌నగర్‌లో..

ఖలీల్‌వాడి: నగరంలోని వినాయక్‌నగర్‌లో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ బుధవారం తెలిపారు. పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేయగా వారి నుంచి రూ.13,300 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

దుండగులపై చర్యలు తీసుకోవాలి

డిచ్‌పల్లి: కలకత్తాలో మహిళా వైద్యురాలిపై హత్యాచారం జరిగి నేటికి నాలుగు నెలలు గడిచినా ఇప్పటివరకు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి జెపి గంగాధర్ విమర్శించారు. కార్యక్రమంలో భారతి, స్వప్న, సాయిలు, లక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి

సిరికొండ: ఆర్మూర్‌లో నవంబర్ 9న నిర్వహించే డీవీ కృష్ణ విగ్రహావిష్కరణ సభను జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు పిట్ల రామకృష్ణ కోరారు. మండలంలోని గడ్కోల్‌లో సభ వాల్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. నాయకులు రమేశ్, దామోదర్, లింబాద్రి, రమేశ్, అనీస్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలన అందరి బాధ్యత

డిచ్‌పల్లి: అవినీతి నిర్మూలన అందరి బాధ్యత అని సీనియర్ డీజీఎం(మిట్టపల్లి పవర్ గ్రిడ్)ప్రభాకర్ అన్నారు. అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా బుధవారం పవర్ గ్రిడ్ సంస్థ ఉద్యోగులు డిచ్‌పల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ నుంచి రైల్వేస్టేషన్ వరకు కొనసాగింది. అవినీతిని అంతమొందించడానికి అందరూ సహకరించాలని కోరారు. ర్యాలీలో మేనేజర్ చంద్రమౌళి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి

నిజామాబాద్‌రూరల్: నగరంలోని సరస్వతినగర్‌లో ఉన్న శబ్ద తరంగిణి సంస్థ కార్యాలయంలో అధ్యక్షుడు సేర్ల దయానంద్ సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ దీరేందర్‌రెడ్డి, గురువారెడ్డి, విఠం దయానంద్, జి ప్రకాశ్‌గౌడ్, ఆరేటి లక్ష్మీనారాయణ, ఆడెపు లింబాద్రి, రాజ్ కుమార్, సేర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.